లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

లబ్ధిదారులతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 4 : మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం జనగామలోని క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలోనే పేదలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. వివిధ కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి సీఎంఆర్ఎఫ్‌లో సాయం అందించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, నాయకులు బావండ్ల కృష్ణంరాజు, కాంసాని సిద్ధారెడ్డి, నందం తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం.

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 4 : నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఖాళీ సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్థానిక గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కృతమూర్తి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జనగామ, భువనగిరి, యాదాద్రి, సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు చెందిన వారు మార్చి 2024లో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీ సీట్లకు ఈ నెల 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఎస్సీ -1, బీసీ - 4, ఓసీ -1, ఎస్సీ(సీ) - 1, మైనార్టీలకు ఒక సీటు ఖాళీగా ఉందన్నారు. అర్హులైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

కొడకండ్ల, సెప్టెంబర్ 4 : మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం నిర్వహించిన సమావేశంలో కల్యాణలక్ష్మి పథకంలో 81 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి చెక్కులు అందజేశారు. ఆమె మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో పేద కుటుంబాలకు మేలు జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రమోహన్, నాయకులు సురేశ్‌నాయక్ పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలి

రఘునాథపల్లి, సెప్టెంబర్ 4: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవకుమార్, గర్ల్స్ కన్వీనర్ దాసగాని సుమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కేజీబీవీని, హాస్టళ్లను విద్యార్థి బుధవారం సందర్శించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలపై పాలకులు సవతి తల్లిప్రేమ చూపుతున్నారని మండిపడ్డారు విద్యార్థులకు మెడికల్ క్యాంపులు నిర్వహించడం లేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలపై జిల్లా యంత్రాంగం దృష్టి సాధించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంశీ, తేజ, ఆర్య పాల్గొన్నారు.

ప్రభాకర్ సేవలు మరువలేనివి : నాగపురి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 4 : ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ప్రభాకర్ విద్యార్థులకు అందించిన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం అన్నారు. బుధవారం శ్రీనిధి గార్డెన్స్‌లో ప్రభాకర్ వీడ్కోలు సభ నిర్వహించారు. రాజలింగం మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. తరగతి గది నుంచి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ప్రభాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి : పీఆర్టీయూ

పాలకుర్తి, సెప్టెంబర్ 4: ఉద్యోగ. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కొల్లా మహిపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మహిపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆనంతరం తీగల శ్రీనివాస్ ఎన్నికల అధికారిగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా బైకాని వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడిగా సూర్యప్రకాశ్ రెడ్డి , ఉపాధ్యక్షులుగా బొల్లిశెట్టి ప్రవీణ, బీ.క్రాంతికుమార్, కార్యదర్శులుగా ఝాన్సీ రాణి, రావుల మనోహర్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కే సోమయ్య, టీ మల్లయ్య, నిర్మల, శైలజ, రవీందర్, రామానుజం, నవీన్, నజీమ, రోజారాణి, ఏకాంబ్రం, వెంకట్, శ్రీనివాస్, గుప్తా, సరిత, రాజేంద్రప్రసాద్, నర్సింహస్వామి, శ్రీనివాస్, రమేశ్, లీలరాణి, హరిప్రియ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

పాలకుర్తి, సెప్టెంబర్ 4: మండలంలోని వావిలాలకు చెందిన అనపర్తి రమేశ్ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు మృతుడి కుటుంబానికి రూ.3 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కోల వేణు, గోనె కుమార్, అనపర్తి యాకయ్య, అనపర్తి బాబు, అనపర్తి యాకూబ్, సోమయ్య, శ్రీకాంత్, సందీప్ పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీలు అనుమతి తీసుకోవాలి

నర్మెట, సెప్టెంబర్ 4: వినాయక చవితి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఉత్సవ కమిటీలు పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలని ఎస్సై నైనాల నగేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసే వారు విగ్రహం ఎత్తు, ప్రదేశం, నిమజ్జనం చేసే తేదీలు, సభ్యుల పేర్లు పోలీసు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.

చిల్పూరులో..

చిల్పూరు : గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లోని వినాయక మండళ్లు పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలని ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గణపతి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. వినాయక ఉత్స వాలు నిర్వహించే నిర్వాహకులు ఇతరులకు ఇబ్బందులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేయాల న్నారు. డీజేలకు అనుమతి లేదని ఆయన తెలిపారు.

డిసెంబర్ నాటికి పర్యాటక పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా
- పాలకుర్తి, బమ్మెర, వల్మిడిలో అధికారులతో కలిసి పనుల పరిశీలన

బమ్మెరలో పర్యాటక పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

పాలకుర్తి రూరల్, సెప్టెంబర్ 4 : పర్యాటక పనుల్లో వేగం పెంచి వచ్చే డిసెంబర్ నాటికి పూర్తయ్యే చూడాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా ఆదేశించారు. బుధవారం మండలంలోని బమ్మెర, వల్మిడి, పాలకుర్తిలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. బమ్మెరలో మహాకవి పోతన స్మృతి వనాన్ని ప్రభుత్వ మాజీ సలహాదారు బీ పాపారావు, ఇన్‌టాక్ సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ పాండు రంగారావు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బమ్మెరలో పర్యాటక పనులను త్వరగా పూర్తి చేసి డిసెంబర్‌లో ప్రారంభించేలా చూడాలని రోడ్లు భవనాల శాఖ ఈఈ హుస్సేన్‌ను ఆయన ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లక్కమాంబ చెరువు పనులను త్వరగా ప్రారంభించాలని సూచించారు. వల్మిడిలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఔట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగుల భర్తీకి చర్యలు తీసుకుంటానన్నారు. ఆలయంతో పాటు పరిసరాలు ప్రశాంతంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. పాలకుర్తిలోని సోమనాథుడి మెమోరియల్ స్టాచూ, సోమనాథుడి కల్యాణ మండపాన్ని ఆలయ ఈవోకు అప్పగించాలని ఆదేశించారు. పెండింగ్ బిల్లుల వివరాలను పంపాలని ఈఈని కోరారు. వల్మిడి, బమ్మెర, పాలకుర్తి ప్రాం తాలు పర్యాటక ప్రదేశాలని, వీటిని సుందరంగా తీర్చిదిద్దాలని షేక్‌రిజ్వాన్‌బాషా అన్నా రు. జనగామ జిల్లాను పర్యాటక ప్రాంతంగా ప్రభుత్వం మార్చేందుకు నిధులు కేటాయించి పనులు చేపట్టిందన్నారు. త్వరలో మిగిలిన పనులను పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట ఆర్ అండ్ బీ ఈఈ హూ స్సేన్, ఐబీ ఈఈ ప్రవీణ్, ఏఈ సావంత్, ఆర్కియాలజిస్టు శంకర్, తహసీల్దార్ పీ శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, ఆర్ఐ రాకేశ్, సూపరింటెండెంట్ రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కోడూరు నర్సింహారెడ్డి, కాంట్రాక్టర్ పోగు శ్రీనివాస్, అర్చకులు డీవీఆర్ శర్మ, సుందరాచార్యులు, పంచాయతీ కార్యదర్శులు యుగేందర్, శిరీష పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఆస్తి, ప్రాణ నష్టం

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 4 : భారీ వర్షాలున్నాయని వాతావరణ శాఖ ముందే హెచ్చరించినా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడంతో ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నా ప్రభుత్వం సరైన ప్రణాళిక అమలు చేయలేదన్నారు. లక్షలాది క్యూసెక్కుల నీరు గోదావరి నుంచి సముద్రంలో వృథా అవుతున్నదన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా గ్రామాల్లోని చెరువులను నింపాల్సి ఉన్నా నిర్లక్ష్యం వహించిందన్నారు. రూ.2 లక్షలలోపు పంటరుణాలను మాఫీ చేశామని కాంగ్రెస్ నేతలు, సీఎం రేవంత్‌రెడ్డి గొప్పలు చెబుతున్నా నేటికీ 50 శాతం కూడా పూర్తి కాలేదని రాజయ్య వివరించారు. తానేదార్‌పల్లికి చెందిన గాదె బుచ్చయ్య, బాస్కు నర్సయ్యకు చెందిన ఇండ్లు పాక్షికంగా దెబ్బతింటే నష్టాన్ని అంచనా వేయడానికి అధికారులు బాధితుల వద్దకు వెళ్లకపోవడం సిగ్గు చేటన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ మాత్రమే ప్రజాప్రతినిధులుగా ఉన్నారని, వారిలో ఏ ఒక్కరూ ప్రజా సమస్యలపై స్పందించడం లేదని విమర్శించారు.

బీఆర్ఎస్ నేతలపై దాడిని ఖండించాలి

మాజీ మంత్రి హరీశ్‌రావుతోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు ఖమ్మంలో వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్తే కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తీవ్రంగా ఖండించారు. భారీ వర్షాలతో ఆస్తి, ప్రాణ నష్టం జరిగితే మంత్రులు పొంతన లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, మాజీ సర్పంచ్ తాటికొండ సురేశ్‌కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ చందర్‌రెడ్డి, గుర్రం శంకర్, గుండె రంజిత్, గోవిందు అశోక్, చింత శ్రీను పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో 75 మంది ఉత్తమ ఉపాధ్యాయులు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 4 : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ విద్యాసంవత్సరానికిగాను జిల్లా స్థాయిలో 75 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే గురుపూజోత్సవంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జనగామ పట్టణంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఏ కిషన్ ఫిజికల్ డైరెక్టర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, చాంద్ బీబీ ఎస్జీటీ, ఎంపీయూపీఎస్ కొత్తబస్తీ (ఉర్దూ), కేవల్ మర్రెడ్డి ఎస్ఏ, ఇవాన్ డగ్లస్ ఎయిడెడ్ స్కూల్ ఉపాధ్యాయులు ఎంపికయ్యారు.

చిన్నారుల హాజరుశాతం పెంచాలి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 4 : మండలంలోని తమ్మడపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో మల్లికార్జున్ సందర్శించారు. రికార్డులు పరిశీలించి, పిల్లల హాజరుశాతం మరింత పెంచాలని సూచించారు. మూడేళ్లలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికే పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. అనంతరం గ్రామంలోని వీధుల్లో పర్యటించి పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సౌజన్య, కారోబార్ నాగయ్య, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పార్ట్ టైం ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న పార్ట్ టైం ఉద్యోగులు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 4 : రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థల్లో తొలగించిన ఆరు వేల మంది పార్ట్ టైం అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పీఈటీలు, అసిస్టెంట్ కేర్ టేకర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని పార్ట్‌టైం ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముందస్తు సమాచారం లేండా విద్యా సంవత్సరం మధ్యలో పార్ట్ టైమర్స్‌ను తొలగించడం సరైంది కాదన్నారు. చాలీచాలని వేతనాలతో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్ట్ టైం ఉద్యోగులపై ప్రభుత్వం మానవతా దృక్పథం చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్ట కుమార్, భాస్కర్, వేణు, రవీందర్, వెంకటరత్నం, రాజు, రజిత పాల్గొన్నారు.

కిశోర బాలలకు పోషకాహారం అందించాలి

మహిళా, శిశుసంక్షేమ శాఖ జిల్లా అధికారి జయంతి

సింగరాజుపల్లిలో మాట్లాడుతున్న జయంతి

సాగరంలో పిల్లల బరువు చూస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

దేవరుప్పుల, సెప్టెంబర్ 4 : చిన్నారులు పోషకాహారం తీసుకోవాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి జయంతి అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని సింగరాజుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గర్భిణులు ప్రతి రోజూ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని కోరారు. శిశువు నుంచి ఆరు నెలల వరకు ముర్రుపాలు తాగించాలన్నారు. బాలామృతాన్ని వినియోగించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, మహిళా సాధికారిక అధికారి మమత, పల్లె దవాఖాన వైద్యురాలు జస్సిక, పంచాయతీ కార్యదర్శి మధుకర్, ఏఎన్ఎం సుజన, ఆశ కార్యకర్త శారద, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, శ్రీలత, మంగమ్మ, ఆయాలు లక్ష్మి, శంకరమ్మ పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలి

జఫర్‌గఢ్ : మండలంలోని సాగరం, తిడుగులోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషకాహారంపై చిన్నారుల తల్లిదండ్రులకు అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. ఐదేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం అందించాలని వారు కోరారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యంతోపాటు చిన్నారుల్లో ఎదుగుదల ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రజిత, సాగరం, తిడుగు అంగన్‌వాడీ టీచర్లు విజయ రాణి, నిర్మల, జీ ఎస్తేరా, వీ భాగ్యలక్ష్మి, శైలజ, ఆయాలు సత్తమ్మ, కవిత, అనిత, సరిత, శ్రీలత, పద్మ ఆశవర్కర్లు యాకమ్మ, శిరోమణి పాల్గొన్నారు.

సాయుధ పోరాటవీరుల స్ఫూర్తిగా ఉద్యమించాలి

రోడ్డుపై నిరసన తెలుపుతున్న నాయకులు

రఘునాథపల్లి సెప్టెంబర్ 4: తెలంగాణ సాయుధ పోరాట వీరుల ఆశయాలు సాధించేందుకు అందరూ ముందు కెళ్లాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రమైన జనగామలో ఈ నెల 17న సీపీఎం నేతృత్వంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు తెలంగాణ సాయుధ రైతాంగం పోరాటం జరిగిందని, ఇందులో అనేక మంది అమరలయ్యారని తెలిపారు. అమరుల ఆశయాలు సాధించేందుకు ఈ నెల 1 నుంచి 15వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పార్టీ నేతృత్వంలో సమావేశాలు నిర్వహిస్తున్నామని వివరించారు.

గుంతల రోడ్డుపై నిరసన

మండల కేంద్రంలోని కంచనపల్లి రోడ్డు గుంతలు మయంగా మారడంతో సీపీఎం నాయకులు రోడ్డుపై నిలబడి నిరసన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్యా చందునాయక్, పొదల నాగరాజు, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, సభ్యులు కడారి ఐలయ్య, కడారి ఆంజనేయులు, శాగ సాంబరాజు, ఎర్ర భిక్షపతి, కడారి యాదగిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక శిబిరం రద్దు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 4 : దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ కోసం మహిళా, శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమశాఖ-అలింకో సంస్థ (హైదరాబాద్) సంయుక్తంగా బుధ, గురు, శుక్రవారాల్లో నిర్వహించాల్సిన లబ్ధిదారుల ఎంపిక శిబిరాన్ని రద్దు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా సంక్షేమశాఖ అధికారి జట్టి జయంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాల నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించాల్సిన శిబిరాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

చిల్పూరు,సెప్టెంబర్ 4 : వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, చిల్పూరు మండల ప్రత్యేక అధికారి మాధవీలత అన్నారు. డ్రైడేను పురస్కరించుకొని మండలంలోని లింగంపల్లిని బుధవారం ఆమె సందర్శించారు. కొద్ది రోజులుగా కురుస్తున్న కూలిపోయిన ఇండ్లను పరిశీలించారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అప్పుడే వ్యాధులు విజృంభించవని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కుదురు శ్రీరంగారెడ్డి, కారోబార్ నరిసింహులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో పంటలకు సాగునీరు

చిల్పూరు,సెప్టెంబర్ 4 : ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో పంటల సాగుకు మండలంలోని చెరువులను గోదావరి జలాలతో నింపుతున్నట్లు చిల్పూరు గుట్ట ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని కృష్ణాజిగూడెం, పల్లగుట్ట, చిల్పూరులోని చెరువులు నెల రోజుల క్రితం ఎండిపోయాయని వివరించారు. రైతుల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి మల్లన్న గండి రిజర్వాయర్ రామవరం కుడి కాల్వ ద్వారా సాగునీటిని విడుదల చేయించారని ఆయన తెలిపారు. దీంతో రైతులకు సాగునీటి సమస్య తీరిందని చెబుతూ కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, జిల్లా కార్యదర్శి మర్రి దుర్గాప్రసాద్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, అధికార ప్రతినిధి సునీల్, నాయకులు ధార రాజు, జీడి ఆనందం, రత్నాకర్ రెడ్డి, సంపత్ రాజు, మల్లేశ్, కోటి, జక్కుల రాజయ్య, వెంకన్న, అశోక్ పాల్, ఎండీ రఫీ, ఇస్రాం ఏసు, ఇస్రాం రాజు(కృష్ణ) భరత్, మనోజ్, హరి, తరుణ్, రాకేశ్, అనఫ్ పాల్గొన్నారు

చికిత్స పొందుతూ కూలి మృతి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 4 : తేలుకాటుతో చికిత్స పొందుతున్న ఓ కూలి బుధవారం మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం సలాక్‌పూర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొడవటూరుకు చెందిన దండుగుల లావణ్య రోజువారి కూలిగా పని చేస్తూ కుటుంబాన్ని వెల్లదీస్తున్నది. ఈ క్రమంలో సలాక్‌పూర్ గ్రామానికి చెందిన జీవన్‌రెడ్డికి చెందిన పొలంలో కలుపు తీసేందుకు వెళ్లగా తేలు కాటు వేసింది. బాధితురాలిని సిద్దిపేటలోని దవాఖానలో చేర్పగా, బుధవారం మృతి చెందింది. మృతురాలి భర్త మహిపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి

సామాజిక తనిఖీలో మాట్లాడుతున్న వసంత

జనగామ రూరల్, సెప్టెంబర్ 4 : గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని డీఆర్డీవో పీడీ వసంత అన్నారు. గ్రామాల్లో గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులపై బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ సిబ్బంది రికార్డులు రాయాలని, పనులు చేసిన వారికి హాజరు వేయాలన్నారు. సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గ్రామాల వారీగా చేసిన పనులను, కూలీలు తీసుకున్న డబ్బును సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో చంద్రశేఖర్, ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్‌కుమార్, విజిలెన్స్ అధికారి నాగేశ్వర్ రావు, అంబుడ్స్‌మెన్ గాదెపాక రాజు, ఏపీవో బిక్షపతి, డీవీసీ సంధ్య, ఈసీ మాధవరెడ్డి, ఎస్ఆర్పీ మౌనిక పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

బచ్చన్నపేట, సెప్టెంబర్ 4 : దవాఖాన అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌కు చెందిన సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ థియేటర్‌కు రూ.61 వేల విలువైన ఏసీ, రూ.11 వేలతో నీటి శుద్ధీకరణ యంత్రం, రూ.45 వేలతో కొనుగోలు చేసిన ఆటోక్లేవ్ యంత్రాన్ని సంస్థ ప్రతినిధులు సరిత, విజయ్ ,కస్పా రెడ్డి, లూయిస్‌రెడ్డి, సురేశ్ అందించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ దాతల సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆరుణకుమారి, సృజన, మానస, ప్రసన్నకృష్ణ, స్టాఫ్‌నర్సు రోహిణి, జయశ్రీ, ఫార్మసిస్టు శ్రీనివాస్, గణపురం కవిత, భవాని తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో పెసర పంటకు నష్టం

పాలకుర్తి రూరల్, సెప్టెంబర్ 4: మూడు రోజులు కురిసిన భారీ వర్షాలతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మండలంలోని విస్నూరుకు చెందిన రైతు అల్లమనేని రమేశ్‌రావు ఏడు ఎకరాల్లో పెసరు పంట వేయగా, వర్షాలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. దీంతో సుమారు రూ.2 లక్షల నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరాడు.

యూరియాను రైతులకు అందుబాటులో ఉంచాలి

గోదామును పరిశీలిస్తున్న డీఏవో

బచ్చన్నపేట, సెప్టెంబర్ 4 : రైతులకు యూరియా, ఎరువులను అందుబాటులో ఉంచాలని, రికార్డులు అప్‌డేట్ చేయాలని జిల్లా వ్యవసాయాధికారి రామారావునాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయాన్ని, గోదామును ఆయన పరిశీలించారు. ఎరువుల స్టాకు, విక్రయాల వివరాలను సొసైటీ సీఈవో బాలస్వామిని అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆధార్ కార్డు తెచ్చి ఎరువులు తీసుకెళ్లాలన్నారు. రైతులకు యూరియా కొరత రానివ్వొద్దని ఆయన సూచించారు. ఆయన వెంట ఏవో విద్యాకర్‌రెడ్డి ఉన్నారు.

దీప్తి కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి అభినందన

పాలకుర్తి, సెప్టెంబర్ 4: ప్యారిస్ ఒలింపిక్ క్రీడల్లో దీప్తిజీవాంజ మూడో స్థానం సాధించగా బుధవారం వారి కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభినందనలు తెలిపారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడకు చెందిన దీప్తిజీవాంజి మంగళవారం రాత్రి పారిస్‌లో జరిగిన 400 మీటర్ల టీ-20 విభాగంలో లక్ష్యాన్ని చేరుకుని మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించింది. ఒలంపిక్స్ చరిత్రలో పతకం సాధించిన తొలి తెలుగు క్రీడాకారిణీగా తెలంగాణ అథ్లెట్ దీప్తిజీవాంజి చరిత్ర సృష్టించడం అభినందనీయమని ఎర్రబెల్లి అన్నారు. వారి తల్లిదండ్రులు ధనలక్ష్మి, యాదగిరి కుటుంబానికి ఆయన ఫోన్‌లో అభినందనలు తెలిపారు. ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించడం భారతదేశానికికే గర్వకారణమని ఆయన కొనియాడారు.

కల్యాలోని సోమనాథుడి సమాధి వద్ద మహంతేశ్‌బీరాదార్

కల్యాలోని సోమనాథుడి సమాధిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

పాలకుర్తి.సెప్టెంబర్ 4: కల్యాలోని పాల్కురికి సోమనాథుడి సమాధిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని కర్ణాటక పర్యాటక శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ వ్యక్తిగత కార్యదర్శి మహంతేశ్‌బీరాదార్ తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు బుధవారం కర్ణాటక రాష్ట్రం రామనగర జిల్లా మాగడి తాలుకా కల్యాలోని పాల్కురికి సోమనాథుడిని సమాధిని మహంతేష్‌తో కలిసి మండల కేంద్రానికి చెందిన సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ సందర్శించారు. తెలంగాణ ఆదికవి సోమనాథుడు సమాధి పొందిన ప్రదేశం కల్య అని వారు పేర్కొన్నారు. కర్ణాటకకు చెందిన బసవన్న జీవిత చరిత్రను పాల్కురికి సోమనాథుడు బసవ పురణాణం పేరిట తెలుగులో రాశారని ఆయన తెలిపారు. దీనిపై మా మంత్రికి నివేదిక అందజేస్తామని మహంతేశ్ పేర్కొన్నారు. సోమనాథ కవి తెలంగాణలో జన్మించినందున ఇక్కడి సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడాలని సిద్ధ రామయ్య భావిస్తున్నారని తెలిపారు. త్వరలోనే పాలకుర్తి ప్రాంతాన్ని సందర్శిం చనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాడగి పట్టణానికి చెందిన జర్నలిస్టు మారన్న దొడ్డబణగెరె తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ ఎంపీడీవోగా విజయశ్రీ

జయశ్రీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 4 : స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అనుముల విజయశ్రీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఎంపీడీవోగా సదానందం బాధ్యతలు నిర్వహించగా, కోదాడలో ఎంపీడీవోగా విధులు నిర్వర్తించిన అనుముల విజయశ్రీ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ నేపథ్యంలో ఆమెను కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమేశ్, జూనియర్ అసిస్టెంట్ సుకన్య, పంచాయతీ కార్యదర్శుల ఫోరం మండల అధ్యక్షుడు తిరునగరి శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శులు ఏదునూరి సత్యం, సంతోష్, వెంకటరమణ, లింగయ్య, ఏపీవో ప్రేమయ్య, సాగర్ పాల్గొన్నారు.

సహాయక చర్యలు చేపట్టాలి : బీఆర్ఎస్


బుంగను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ బృందం

పాలకుర్తి రూరల్, సెప్టెంబర్ 4: మూడు రోజులపాటు భారీ వర్షాలు కురవడంతో రైతులు పంట నష్టపోయారని, ఈ నేపథ్యంలో సహాయక చర్యలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, ఎఫ్ఎస్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరక బుధవారం బీఆర్ఎస్ ప్రతినిధి బృందం వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించింది. నాగిరెడ్డి మాట్లాడుతూ మల్లంపల్లిలోని కాకయకుంటకు బుంగ పడి నీరు వృథాగా పోతున్నా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇదిలా ఉండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎండీ నసీమా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడుదుల కర్ణాకర్‌రెడ్డి, కమ్మగాని నాగన్న, ఎండీ సర్వర్‌ఖాన్, ఎడవెల్లి పురుషోత్తం, కారుపోతుల వేణు, సంపత్ శ్రీపాల్‌రెడ్డి, కారుపోతుల వెంకటయ్య, మేడిద సమ్మిరెడ్డి, వాసురావు, వేణిధర్‌రావు, నాగరాజు పాల్గొన్నారు.